# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :ఆదివారం 11 మే 2025

DIGITAL EDITION


# భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ..

## సంచలన ట్వీట్ చేసిన ట్రంప్



ప్రజా గొంతుక డెస్క్ భారత్ ,పాక్ మధ్య ఉద్రిక్తతల అంశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.రెండు దేశాలు మధ్యవర్తిత్వం వహించామన్న ట్రంప్.. వెంటనే కాల్పుల విరమణ పాటించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు. ఇరు దేశాలకు అభినందనలు తెలియజేస్తున్నానన్న అమెరికా అధ్యక్షుడు.. రెండు దేశాలు సమయస్ఫూర్తితో వ్యవహరించాయని ఎక్స్ ద్వారా పేర్కొన్నారు.మూడు రోజుల క్రితం ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాక్‌లోని ఉగ్ర స్థావరాలు ధ్వంసం చేసింది భారత్. అయితే ఇందుకు ప్రతిగా భారత్‌పై దాడులకు దిగింది పాకిస్తాన్. కశ్మీర్‌లోని సరిహద్దు ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో సరిహద్దు నగరాలపై డ్రోన్ల, ఫైటర్ జెట్లతో దాడులు చేసింది. వీటిని సమర్థవంతంగా తిప్పికొట్టిన భారత సైన్యం.. పాక్ సైనిక స్థావరాలు, వైమానిక కేంద్రాలపై ప్రతిదాడులు చేసింది.అయితే భారత్ దెబ్బకు అల్లాడిపోయిన పాకిస్తాన్.. భారత్ దాడులు ఆపితే తాము కూడా దాడులు ఆపుతామని ప్రకటించింది. ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని అమెరికాను కోరింది పాకిస్తాన్. దీంతో రంగంలోకి దిగిన అమెరికా.. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు చర్చలు చేపట్టింది. ఇరు దేశాల కాల్పుల విరమణ పాటించేలా ఒప్పించాయి.

# వాట్సాప్‌లోనూ ఎల్ఐసి ప్రీమియం చెల్లింపులు




ప్రజా గొంతుక డెస్క్ దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆన్‌లైన్ సేవలను మరింత విస్తరించింది. తాజాగా ప్రీమియం చెల్లింపులు మరింత సులభతరం చేయడానికి వీలుగా వాట్సాప్ బోట్ సేవలను ఆవిష్కరించింది.దీంతో పాలసీదారులు మరింత సౌకర్యంగా చెల్లింపులు జరిపేందుకు వీలుంటుందని ఎల్ఐసి పేర్కొంది. పోర్టల్‌లో రిజిస్టర్ కస్టమర్ నుంచి 8976862090కి వాట్సప్ ద్వారా సమాచారం ఇస్తే ఆ పాలసీదారుడికి సంబంధించి మొత్తం వివరాలు వెంటనే రానున్నాయని ఎల్ఐసి సిఇఒ, ఎండి సిద్దార్థ మోహంతి తెలిపారు. ఇలా వచ్చిన వివరాల ఆధారంగా యుపిఐ, నెట్ బ్యాంకింగ్, కార్డు ద్వారా ప్రీమియం చెల్లింపులు జరుపుకోవచ్చునన్నారు. దీంతో తమ బీమా ప్రీమియం చెల్లింపులు జరిపేందుకు మరో ప్రత్యామ్నాయం లభించినట్లయ్యిందని పేర్కొన్నారు.

# పెరిగిన సిమెంట్ ధరలు



ప్రజా గొంతుక డెస్క్ ధరల పెరుగుదల ప్రభావం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై పడనుంది. .సిమెంట్ బస్తా ధర దాదాపు రూ.30 నుంచి రూ.50 వరకు పెరిగినట్లు రిటైల్ వ్యాపారులు చెబుతున్నారు. సిమెంట్ బస్తా ధర రూ.280 నుంచి రూ.330 వరకు ఉంది. తరువాత రూ.30 నుంచి రూ.50 వరకు ధర పెరగడంతో రూ.10వేల వరకు అదనపు భారం పడే అవకాశముంది

# దొరల పాలన కాదు.. ఇందిరమ్మ ప్రజా పాలన




ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలకులం అని తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు మాట్లాడుతూ.. దొరల పాలన కోసం దోపిడీ దారులు ఏకం అవుతున్నారు. తస్మాత్ జాగ్రత్త అంటూ తెలంగాణ ప్రజలను హెచ్చరించారు. నువ్వు, నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయమా? అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్దేశించి ప్రశ్నించారు. రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా అని అన్నారు. ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి దోపిడీ చేయడానికి మేము అధికారంలోకి రాలేదు అని స్పష్టం చేసారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నాము అని ప్రకటించారు.గత ప్రభుత్వం చేసింది గోరంత చెప్పుకున్నది కొండంత అని మనం కొండంత చేసి గోరంత చెప్పుకుంటున్నాం అన్నారు.

# సైన్యానికి దేశం అండగా ఉండాలి

ప్రజా గొంతుక డెస్క్ భారత సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న భారత సైనికులకు తగిన శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేశ ప్రజలు సైతం సైనికుల రక్షణకు ఇదే విధంగా తమ ఇష్ట దైవాలను ప్రార్థించాలని కోరారు.




# మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం

ప్రజా గొంతుక డెస్క్ గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే.మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు



# శీర్షిక:మాతృదినోత్సవ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తన గర్భం నుండి భూమి మీదకి తీస్కుకొచ్చి లోకాన్ని పరిచయం చేస్తుంది అమ్మ..!కనులు తెరిచిన క్షణం నుంచి చివరి దుప్పటి కప్పుకొనే వరకు బంధం కోసం కుటుంబం కోసం అందరికి ఆత్మీయత పంచి, అహర్నిశలు కష్టించి, తన ఇంటిని నందనవనం చేస్తుంది అమ్మ..! నీడలా వెన్నంటే ఉంటూ జ్ఞానాన్ని అందించేసరస్వతీ దేవిలా పెంచుతుంది అమ్మ..!గురువులా లోకం పోకడలు, నవసమాజనిర్మా ణానికి అవసరమైన అన్ని అర్హతలుకలిగి ఉన్న ఒక బాధ్యత గల పౌరురాలుగా, పౌరుడిగా పెంచుతుంది అమ్మ..!తొలి అడుగు తానై నడిపిస్తు మంత్రిగా,మార్గదర్శిగా లోపాల్ని సరిదిద్దుతూ మన జీవితానికి పునాదులు ఏర్పరుస్తు పెంచుతుంది అమ్మ..!పచ్చని చెట్ల మధ్య గంతులు వేసే జింకపిల్లలా పెంచుతుంది అమ్మ..!తరతరాల చరిత్రకు సాక్ష్యం అమ్మ,అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమనం లేదు. అమ్మ లేకపోతే సృష్టిలో జీవం లేదు. అమ్మ లేకపోతే అసలు సృష్టే లేదు".. కంటిపాపలా కాపాడే అమ్మకి మాతృ దినోత్సవ శుభాకాంక్షలతో శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. చరవాణి 9347042218.

# దొడ్డి తాతారావు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గత 25 సంవత్సరాల నుండి వాచ్ మెకానిక్ గా మనందరికీ బాగా పరిచయం ఉన్న.చర్ల మండలం – లింగాపురం పాడు గ్రామానికి చెందిన గుంజి వెంకటేశ్వరరావు (60) కు అనారోగ్యం సోకడంతో హెర్నియా ఆపరేషన్ చేయడం జరిగింది.మరో రెండు నెలల వరకు బెడ్–రెస్ట్ లో ఉండాలని వైద్యులు చెబుతున్నారు. ఒక కుమారుడు, చాలీ చాలని ఆదాయం.రెక్కాడితే గానీ డొక్కాడని ఈ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే నిమిత్తం మీకోసం మేమున్నాం టీం తరఫున ఫండ్ రైజింగ్ ద్వారా వచ్చిన డబ్బులు చర్ల లోని మేమున్నాం టీం కార్యాలయంలో దొడ్డి తాతారావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా తలా ఓ చేయి వేసి సహాయమందిస్తే, వార్కి ఎంతో భరోసాను ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు,బీవీ.ప్రతాప్,కవ్వాల రాము, గాదెరాజు ప్రసాద్, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.








# ఇక వాట్సప్ బాట్ ద్వారా ఎల్ఐసి ప్రీమియం చెల్లింపులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ ఎల్ఐసి "వాట్సప్ బాట్" ద్వారా ప్రీమియం చెల్లింపునకు మరో ఆన్లైన్ సదుపాయాన్ని అందుబాటు లోకి తెచ్చింది. ఎల్ఐసి పోర్టల్లో పేర్లు నమోదు చేసుకున్న యూజర్లు 8976862090 నంబర్కు వాట్సప్ చేయడం ద్వారా తమ పాలసీల్లో చెల్లింపు బకాయిలను గుర్తించి వాట్సప్ బాట్ ద్వారా యూపీఐ/ నెట్ బ్యాంకింగ్/కార్డులను ఉపయోగించి చెల్లింపులు చేయవచ్చని ఎల్ఐసి తెలిపింది.

# టిడిపి మండల అధ్యక్షులు దోమల వెంకన్న,మర్రిగూడెం మండలం కమ్మ గూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వాలు పంపిణీ .

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలం కమ్మగూడ గ్రామంలో క్రియాశీల సభ్యత్వ కార్డులు మర్రిగూడెం మండల టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న పంపిణీ చేయడం జరిగింది. వారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ తెలంగాణలో ఏడాదిలో ప్రత్యేక అధికారుల పాలన ఉన్న గ్రామ పంచాయతీ లు మండల పరిషత్తు త్వరలో ఎన్నికలు జగనున్నాయి. అంటే అవుననే సమాధానం ప్రభుత్వం వర్గాల నుండి వినిపిస్తుంది ఎన్నికల నిర్వహణకు ఆలస్యం కావడంతో త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తిచేసి గ్రామాల్లో పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం బిల్లును ఆమోదించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 540 మండలాల పరిధిలో 12,96 6 గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలవాలని కోరారు. 2029 రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, సీనియర్ నాయకులు పోలే మల్లయ్య, గొల్లపూడి చిన్న, మారినేని విజయ రాజు, బాల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 10( ప్రజా గొంతుక):

గద్వాల పట్టణంలోని పెద్ద అగ్రహారంలో గల శ్రీ అభయముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తరాది మఠం పీఠాధిప తులు శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థుల ఆదేశాల మేరకు ఆపరేషన్ సింధూర్ విజయ వంతం కావాలని ఆలయ అర్చకులు గట్టు శ్రీధర్ రావు ఆధ్వర్యంలో పంచామృతాభి షేకాలు ఆకు పూజ తీర్థప్రసాద వితరణ మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించగా పలువురు భక్తులు హాజరై స్వామివారికిమొక్కులుసమర్పించుకున్నారు.



# శ్రీ శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంనందు భక్తుల కిటకిట

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 10(ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కె. టి.దొడ్డి మండలం లోని వెంకటాపురం గ్రామంలో శ్రీ శ్రీశ్రీ పగుంట వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం సందర్భంగా భక్తులు ఎక్కువ సంఖ్యల్లో వచ్చి స్వామి వారి పూజలో పాల్గొని కొబ్బరికాయలు పూలు దగ్గర సమర్పించుకొని వారి మొక్కలు చెల్లించుకుంటున్నారు.



# ఆపరేషన్ సింధూర్ సక్సెస్ కావాలని పూజలు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 10( ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోనిశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కుంకు మార్చన తో పాటు దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండగా పోరాడుతున్న మన జవాన్లకు ఆయురారోగ్యాలు బలం చేకూర్చాలని కోరుతూ పూజలు నిర్వహించారు. అదేవిధంగా టెన్త్, ఇంటర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో ఆర్యవైశ్యులు ఫస్ట్, సెకండ్ వచ్చిన ఇల్లూరు సంతోష్, ఎన్ వెంకట కౌశిక్, పి వివేక్, ఈ ఉజ్వల్ కృష్ణ, లకు సన్మానం చేయడం జరిగినదని, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాలను జయప్రదం చేసినట్లు బాదం శ్రీనివాసులు , మనసాని నాగరాజు, నరహరి, ప్రవీణ్లు తెలియజేశారు.

# హృదయపూర్వక వివాహ వార్షికోత్సవం..

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు విక్రమార్క గారిది,
ప్రజా గొంతుక డేస్క్(మే 10):

తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కమతి నందిని విక్రమార్క గార్ల పుణ్య దంపతులకు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవుని ఆశీస్సులతో మీ దాంపత్య జీవితం నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆ భగవంతున్ని మనసారా కోరారు.



# శ్రీ స్వయంభు శ్రీ కృష్ణ స్వామి దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమం...

దాత: టీచర్ ఏకాంత్ తండ్రి కరుణన్న,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 10 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలపరిధిలోని సద్దాలోనిపల్లి గ్రామంలో స్వయంభు శ్రీ కృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా స్వామి కృపతో అన్నదాన కార్యక్రమం అన్నదాతల నుండి దేవస్థానం ఈ.వో పురంధర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదాన%శీ% మిన్న అని భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దాతలు సద్దలోని పల్లి గ్రామానికి చెందిన నివాసి టీచర్ ఏకాంత్ తండ్రి కర్నాన్నలు స్వామివారికి ఇచ్చిన మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడి అర్చకులు పూజారి కృష్ణయ్య పూజారి పాండురంగ స్వామి అన్నదాన కమిటీ సభ్యులు స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు.





# ఘనంగా ప్రారంభమైన శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 10 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పెద్ద అగ్రహారం లో శ్రీలక్ష్మీనరసింహస్వామి అహోబిల మఠం దేవాలయంలో శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం హోమం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి 350 సంవత్సరాలు చరిత్ర గల అహోబిలం మఠంలో ఆదివారం హోమం, 108 కళశాలతో అభిషేకాలు జరుగుతాయని ఆలయ నిర్వహకులు తెలిపారు.

# ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇల్లులు ఇస్తారా? పామర్ బాలాజీ సింగ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్న వారికి ఇల్లులు ఇస్తారా? అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వరా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో భారీగా అక్రమాలు పేద ప్రజలకు అన్యాయం చేస్తే పోరాటం తప్పదు సిఐటియు మండల నాయకులు శ్రీ గణేష్ ఆటో యూనియన్ అధ్యక్షులు పామర్ బాలాజీ సింగ్ చర్ల మండలంలో ఇప్పటికే ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ లబ్ధి పొందుతున్న వారి పేర్లు లబ్ధిదారుల ఎంపిక జాబితాలో దర్శనమిస్తున్నాయి.కొంతమంది నాయకులు అధికారులు ఏకమై భారీగా అక్రమాలకు పాల్పడినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది ఇప్పటికే పక్కా ఇల్లు ఉన్న వారి పేర్లు లిస్ట్ లో దర్శనమిస్తున్నాయి.అక్రమాల వల్ల అసలైన పేదలకు అన్యాయం జరిగితే తాము పోరాటానికి సిద్ధంగా ఉన్నామని సిఐటియు చర్ల మండల నాయకులు శ్రీ గణేష్ ఆటో యూనియన్ మండలాధ్యక్షులు పామర్ బాలాజీ సింగ్ తెలిపారు. చర్లలో జరిగిన ఆటో యూనియన్ సమావేశంలో బాలాజీ మాట్లాడారు మండలంలో కొంతమంది నాయకులు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారని గ్రామసభల ద్వారా ఎంపికైన లబ్ధిదారుల జాబితాను పక్కనపెట్టి కొంతమంది నాయకులు సొంత జాబితాను సిద్ధం చేసి అక్రమాలకు తెర తీశారని విమర్శించారు గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయవలసిన అధికారులు కొంతమంది నాయకుల ఒత్తిడి లకు లొంగి అసలైన పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక మండలానికి ఒక కోడి ఊరికి ఒక ఈక అన్నచందంగా ఉందని తెలిపారు మండల కేంద్రం సహా అనేక గ్రామాల ప్రజలకు లబ్ధిదారుల ఎంపికలో నిజమైన వారికి స్థానం దక్కలేదని తెలిపారు ఇప్పటికైనా మండలాధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికను నిర్వహించాలని అధికారులు సర్వే వివరాలను మండలంలోని ఎంపీడీవో ఎంఆర్ఓ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు లబ్ధిదారుల ఎంపికలో రహస్యాలను పాటించడం ద్వారా అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు మండలానికి చెందిన కొందరు నాయకులు అధికారులను వెంటబెట్టుకొని రహస్యంగా సర్వేలు చేస్తున్నారని పేర్కొన్నారు అర్హత లేని వారికి ఇల్లులు కేటాయించినందుకు గాను భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారుతున్నాయని ఈ వాస్తవాలు అన్నిటిని అధికారులు గ్రహించాలని సిఐటియు మండల నాయకులు పామర్ బాలాజీ సింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు లబ్ధిదారులకు ప్రజాపాలనలోనూ మండల గ్రామ పంచాయతీ కార్యాలయాలలోనూ ఇచ్చిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోవాలని లేని ఎడల పోరాటం చేస్తామని హెచ్చరించారు ఆటో రంగంలో పనిచేస్తున్న అత్యంత పేదలైన పూరిల్లలో ఉండే వారికి సైతం లబ్ధిదారుల ఎంపికలో పేర్లు రాలేదని గత లిస్టులో వచ్చిన పేర్లను సైతం కొంతమంది నాయకులు తమ స్వలాభాల కోసం తొలగించి వారికి నచ్చిన వారి పేర్లు చేర్పించారని ఈ వైఖరి మండల ప్రజలకు అన్యాయం చేసే విధంగా ఉందని ఇప్పటికైనా వారి పద్ధతి మార్చుకోవాలని లేదంటే ప్రజలందరినీ ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో యూనియన్ మండల నాయకులు రాచకొండ సంజీవరావు, గోలి వినయ్ కోడి రెక్కల వెంకట్రావు,కొంగ రాజు, ముకుందం,రాము, సిద్దు,మహేష్ అర్జున్, సాయి పాల్గొన్నారు.

## మురళి నాయక్ త్యాగాన్ని మరవలేం.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 10 (ప్రజా గొంతుక ):

కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు.లి ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కళ్ళీ తాండ గ్రామానికి చెందిన జవాన్ మురళి నాయక్ జమ్ము కాశ్మీర్లో వీరమరణం పొందారు. జమ్ము కాశ్మీర్ లో పాకిస్తాన్ సైన్యం జరిపిన బాంబు దాడిలో ఆయన అమరుడయ్యారు. ఈ క్రమంలో మురళి నాయక్ వీరమరణం పై గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ భద్రతలో తన ప్రాణాలను పణంగా పెట్టి వీర మరణం పొందిన మురళి నాయక్ మరువలేమని ఆయన అన్నారు. అలాగే మురళి నాయక్ కుటుంబీకులకు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) ప్రగాఢ సాను భూ తి తెలిపారు.నీ మరణం ను నిన్ను భారతీయులు ఎప్పుడు మర్చిపోరు. ప్రతి హృదయంలో చిరస్థాయిగా ఉంటారు అని నాయన అన్నారు.






## ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలిచిన జర్నలిస్టులను...

ఘనంగా సన్మనించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మై 10 (ప్రజా గొంతుక):



మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థుల పోటీచేసి ఘన విజయం సాధించిన సందర్భంగా ఆ నూతన కార్యవ ర్గంతో నేడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన మహబూబ్ నగర్ నూతన ప్రెస్ కబ్ల్ అధ్యక్షుడు నరెంధర్ చారి,ప్రధాన కార్యదర్శి నరెంధర్ గౌడ్,ఉపాధ్యక్షులు వెంకటేష్,ధరణి మరియు అనంతరం మహబూబ్నగర్ జనరల్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షుడు నరెంధర్ చారి,ప్రధాన కార్యదర్శి నరెంధర్ గౌడ్,ఉపాధ్యక్షులు వెంకటేష్,ధరణి సభ్యులను ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జర్నలిస్టులు బస్వారాజ్, రవి, మధు,వెంకటేష్,రవీందర్ రెడ్డి, శివకుమార్, కిషోర్ గద్వాల జర్నలిస్టులు రామకృష్ణ,లోకేష్ చారి, గోకరన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం చెక్ పోస్ట్ వద్ద 29 కేజీల గంజాయి పట్టివేత..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఒరిస్సా మల్కాన్ గిరి జిల్లా నుంచి హైదరాబాద్ కు కారులో గంజాయిని తరలిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు భద్రాచలం ఎక్సైజ్ పోలీసులు చెక్పోస్ట్ వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో అనుమానం వచ్చినటువంటి కారును నిలిపి లోపల పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు.గంజాయిని బయటకు తీసి తూకం వేయగా29 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు భద్రాచలం సిఐ రహీం ఉన్నిసా బేగం తెలిపారు.పట్టుకున్న గంజాయి విలువ రూ. 14 లక్షల 50 వేలు ఉంటుందని అంచనా వేశారు.ఈ కేసులో కడపకు చెందిన సాయి కృష్ణ, పవన్ రెడ్డి, హైదరాబాదుకు చెందిన శ్రీహరి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.గంజాయితో పాటు కారును కూడా సీజ్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు.గంజాయిని పట్టుకున్న కేసులోఅసిస్టెంట్ కమిషనర్ కరంచంద్ సీఐ రహీం మున్నీసా బేగం సిబ్బంది ఉన్నారు. గంజాయిని పట్టుకున్నటువంటి భద్రాచలం పోలీసులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్యలు అభినందించారు.



## పిసిసి అధ్యక్షుల కు శాసనమండలి చైర్మన్ కు ఘన స్వాగతం పలికిన

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు లో ఆధునికరించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి బొకే తో ఘన స్వాగతం పలికిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను, స్థానిక నాయకులను పిసిసి అధ్యక్షుడి కి పరిచయం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.ఇచ్చిన తేనేటి విందును స్వీకరించిన అనంతరం మునుగోడు నుండి కోతులారం గ్రామము లో శ్రీ పార్వతి సమేత కేదారేశ్వర స్వామి మరియు నాభిశిల బొడ్రాయి తృతీయ బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హజరైనారు.ఈకార్యక్రమములొ డిసిసిబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మునుగోడు నియోజకవర్గం ఎన్నికల సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటీసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి...

– దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకుడు   అధ్యక్షులు. కాశపోగు జాన్
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 10 (ప్రజా గొంతుక):



ఆంధ్రప్రదేశ్ లో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పోలీసుల నిర్బంధ తనిఖీలు చేస్తోందని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. శనివారం దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వార్త రాయడం సమాజంలో జర్నలిస్టు ప్రాథమిక ధర్మం అన్నారు. కక్ష సాధింపు చర్యలో భాగంగా కేసులు పెట్టినట్లు భావిస్తున్నామని, రాజ్యాంగానికి ఏ వ్యవస్థ అతీతం కాదన్నారు. విలేకరి వార్త రాస్తే ఎడిటర్లపై కేసులు పెడుతున్నారని, ప్రజాస్వామిక విలువలను గౌరవించడం లేదని దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. పోలీసులు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా సోదాలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛకి విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ జర్నలిస్టుకు అన్యాయం జరిగినా ముందుండి మాట్లాడేది దళిత జర్నలిస్టు ఫోరం అని ఆయన అన్నారు.

# నా మొదటి ఎమ్మెల్సీ జీతాన్ని వీర జవాన్లకు ఇవ్వడం సంతోషంగా ఉంది...అద్దంకి దయాకర్

మేడిపల్లి మండలం 10 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి




న్యూస్ టుడే హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణలోని ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు ఒక నెల జీతాన్ని నేషనల్ డిఫెన్స్ ఫండ్ ఇవ్వాలని కోరడమైనది. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ నేషనల్ డిఫెన్స్ ఫండ్ ఎమ్మెల్యేల ఎమ్మెల్సీల ఒక నెల జీతాలు ఇవ్వాలని ది శుభపరిణామం. నా మొదటి ఎమ్మెల్సీ జీతాన్ని సీఎం డిప్యూటీ సీఎం ఆదేశా ఆదేశానుసారం ఎన్ డి ఎఫ్ కు ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాను ప్రజా ప్రతినిధిగా ఫస్ట్ ఎమ్మెల్సీ నెల జీతాన్ని వీర జవాన్లకు దేశ భద్రత కోసం పనిచేసే డిఫెన్స్ సిబ్బందికి ఇవ్వడం అనేది చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. అదేవిధంగా మిగతా పార్టీ ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు ఉడతా భక్తిగా త్రివిధ దళాలకు సాయం చేయాలని కోరుతున్నాను. దేశ ఐక్యతకు దేశ సమగ్రతకు విఘాతం కలిగించే శక్తులను మనమంతా ఒకటే అనే భావన కలిగించే విధంగా దేశం మొత్తం కలిగించ వలసిన అవసరం ఎంతైనా ఉంది .దాన్ని అందరం ఆమోదించ వలసినది . జై హింద్ జై భారత్

# పివి రావు ఆశయ సాధన కోసం మాలలు కృషి చేయాలి

మాల మహానాడు మండల అధ్యక్షులు జువ్వి నరసింహ
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



పివి రావు ఆశయ సాధన కోసం మాలలు కృషి చేయాలని మాల మహానాడు చౌటుప్పల మండల అధ్యక్షులు జువ్వి నరసింహ కోరారు.మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పివి రావు 73వ జయంతిని శనివారం చౌటుప్పల్ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ముందు పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వి నరసింహ మాట్లాడుతూ జీవితాంతం మాలల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప నేత పీవీ రావు అని కొనియాడారు రాజ్యాంగ విరుద్ధంగా అప్పటి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తే పివి రావు నాయకత్వం లో అనేక పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు. మాలల కోసం పీవీ రావు ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి సంగం నర్సింగరావు, నాయకులు జువ్వి రఘుపతి, కట్ట శంకరయ్య, గోలి స్వామి నామ బాలరాజు, జువ్వి శివ, వల్లబోతు భాస్కర్, సుంకరి హరినాథ్, మనే కుమారస్వామి, నామ సురేష్, ఈసం మహేష్, అనిమల్ యాదయ్య కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# హనుమంతుడే మనకు స్ఫూర్తి... ఇక పాకిస్తాన్ పని పట్టండి

బీజేపీ ఓబీసీ సెంట్రల్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండికారి బాలాజీ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించే భారత జవానులకు మనోధైర్యాన్ని కలిగించేందుకు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట సమీపంలోని ఉట్లకోనేరు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా పారాయణం, ఏకాదశి పారాయణం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ సెంట్రల్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండికారి బాలాజీ ముఖ్య అతిథిగా హాజరై, "హనుమంతుడే మనకు స్ఫూర్తి. దేశానికి హాని కలిగించే పాకిస్తాన్ అనే ముష్కర దేశాన్ని ఇక పని పట్టాల్సిన అవసరం ఉంది," అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ పటంలో కనిపించకుండా చేయాలని, వారి చర్యలు మానవత్వానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీ రాష్ట్ర నాయకులు వీరబొమ్మ దామోదర్ శెట్టి, శ్రీనివాస్, ఏకాదశి పారాయణం కన్వీనర్ కొత్త విజయ్ కుమార్, శబరిమల అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు కేతేపల్లి వెంకటేష్, హనుమాన్ సేవాసమితి అధ్యక్షుడు నల్లపు శ్రీనివాసులు, గో రక్షా ప్రముఖ్ రంగినేని శ్రీనివాసులు, అంజనీమాత సేవాసమితి అధ్యక్షులు రాజపుత్ర సునీతబాయి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు గందు శ్రీనివాస్ గౌడ్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్తాల శంతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు భట్టి విక్రమార్క దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క మరియు మల్లు నందిని విక్రమార్క వివాహ వార్షికోత్సవ సందర్భంగా మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి ఘనంగా సంబరాలు నిర్వహించారు మరియు మల్లు భట్టి విక్రమార్క కి నందిని విక్రమార్క కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ షేక్ షన్ను నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పాటిబండ్ల సత్యంబాబు నిడమనూరు వంశీకృష్ణ ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి బాహటం వనజ పట్టణ కాంగ్రెస్ నాయకులు బిట్రా ఉద్దండయ్య మోదుగు బాబు బండారు నరసింహారావు కోట నాగరాజు మైలవరపు చక్రి ఎర్రగుంట రమేష్ గౌసుద్దీన్ మాగం ప్రసాద్ ఎర్రగుంట రమేష్ దోర్నాల సునీల్ జమీల్ పాషా ఎండి రహీం కర్నాటి శ్రీను ఓబుల్ లక్ష్మారెడ్డి దూదేకుల జానీ బాహటం శ్రీనివాసరాజు మొదలగు వారు పాల్గొన్నారు.



# యుద్ధ వీరుడికి ఘన నివాళి అయుష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థుల ర్యాలీ

ప్రజా గొంతుక మే 10 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య జరిగిన ఘర్షణలో శత్రువులతో పోరాడి వీర మరణం పొందిన మన దేశ వీరుడు మురళి నాయక్ స్మరణార్థంగా, ఆయన సేవలకు గౌరవం తెలిపే విధంగా అయుష్ కరాటే అకాడమీ విద్యార్థులు ఘన నివాళుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ బ్రహ్మంగారి గుడి నుండి ప్రారంభమై, బస్టాండ్ వరకు సాగింది.బి వందలాది మంది కరాటే విద్యార్థులు దేశభక్తి నినాదాలతో, జాతీయ పతాకాలు పట్టుకుని పాల్గొన్నారు. విద్యార్థులు దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల గొప్పతనాన్ని స్మరించుకుంటూ, యువతలో దేశభక్తి, సేవా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహించబడింది.కార్యక్రమానికి మాస్టర్ చైతన్య నేతృత్వం వహించారు. ఆయన మాట్లాడుతూ, "మన దేశాన్ని రక్షించేందుకు ప్రాణాలు అర్పించిన సైనికుల సేవలను గుర్తుంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఈ ర్యాలీ ద్వారా మన విద్యార్థులకు దేశభక్తి గాఢంగా బోధింప చేయగలిగాం, అని అన్నారు. సందర్భంగా పలువురు స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, పౌరులు పాల్గొని మురళి నాయక్ నివాళులు అర్పించారు. దేశానికి వీరంగా పోరాడిన సైనికుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ప్రతినబూనారు.

# డిఎంహెచ్ఓని టర్మినేట్ చేయాలి

మెడికల్ మాఫియాను వెంటనే నిర్మూలించాలి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్
ప్రతినిధి, ప్రజా గొంతుక న్యూస్ / హైదరాబాద్ బ్యూరో :-




సూర్యాపేట జిల్లా కేంద్రంలో మెడికల్ మాఫియాను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించింది. శనివారం కొత్త బస్టాండ్ సమీపంలో నిర్వహించిన ఈ నిరసనలో, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన శివకుమార్ మాట్లాడుతూ, "సూర్యాపేట జిల్లాలో మెడికల్ మాఫియా రోజురోజుకు పెరిగిపోతున్నది. అసలు ఎవరు నకిలీ డాక్టర్లు..? ఎవరు అర్హులైనవారు..? అనే విషయంలో ప్రజలు గందరగోళానికి లోనవుతున్నారు. సామాన్య ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఈ మాఫియాను ప్రభుత్వం తక్షణమే నియంత్రించాలి" అని డిమాండ్ చేశారు.డిఎంహెచ్ఓగా పనిచేస్తున్న డాక్టర్ కోటాచలం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మాఫియాకు అడ్డుకట్టలు లేవని ఆరోపించారు. అవినీతికి అడ్డుకట్ట వేయాల్సిన స్థానం నుండి, అవినీతి అధికారులతో కలిసి నకిలీ డాక్టర్లకు అనుమతులు మంజూరు చేస్తున్నారని విమర్శించారు. "తాయిలాలు తీసుకొని అర్హతలేని వ్యక్తులకు హాస్పిటల్స్ పెట్టుకొనుటకు అనుమతులు ఇస్తున్నారు. ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం కాక మరొకటి కాదు" అని శివకుమార్ అన్నారు. అంతే కాకుండా, నకిలీ డాక్టర్లపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రశ్నల వర్షం కురిపించారు. "ఇంతటి తీవ్రమైన సమస్యపై ప్రభుత్వం నిశ్చలంగా ఎందుకు ఉంది..? న్యాయమైన విచారణ జరిపించి, డిఎంహెచ్ఓని తక్షణమే టర్మినేట్ చేయాలి" అని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ చేపట్టిన ఈ ధర్నా ఉద్యమానికి ప్రజల నుంచి మద్దతు లభించిందని, త్వరలోనే పెద్ద స్థాయిలో ఉద్యమానికి సిద్ధమవుతున్నామని పార్టీ నాయకత్వం తెలిపింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల అభివృద్ధి కి ఇందిరా సౌర గిరి జల వికాస పథకం

12,600 కోట్ల రూపాయలతో 6 లక్షల ఎకరాల పోడు భూములకు పథకం వర్తింపు 2.10 లక్షల చెంచు,గిరిజన రైతులకు మేలు,
మన్ననూర్ లో మే 18 తేదీన ముఖ్య మంత్రి చే పథకం ప్రారంభం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో ఉద్యానవన శాఖ, భూగర్భ జల శాఖ,ఐటిడిఏ, డిటిడిఓ అధికారులతో, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ,లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ఇందిరా సౌరగిరి జల వికాసం పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మన్ననూరులో ప్రవేశపెట్టనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకంనకు సంబంధించి చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. గిరిజన ప్రజల వ్యవసాయ భూములకు నీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించి వారి భూములలో ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టా ఉన్న పోడు భూములు వర్షాధారం ద్వారానే సాగు చేస్తుండడం వలన గిరిజనులు అభివృద్ధికి నోచుకోవడం లేదని, ప్రభుత్వం అట్టి పొడు భూములకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యం తో బోరు బావులను త్రవ్వించి,సౌర విద్యుత్ సౌకర్యం కల్పించి, ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు వంటి పనులను ఈ పథకం ద్వారా గిరిజన రైతాంగానికి మేలు చేస్తాయని వివరించారు.తక్షణమే భూగర్భ జల అధికారులు తమ బృందాలతో గ్రౌండ్ వాటర్ సర్వే జరిపి బోర్ బావులను సిద్ధం చేయాలని ఆదేశించారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు కావలసిన పండ్ల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్ , అవగాడ్రో, నిమ్మ, మామిడి వెదురు మొక్కలను సిద్ధం చేసుకోవాలని,డ్రిప్ పైపులను,స్ప్రింకర్లను సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.అనంతరం మన్ననూరులోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో హెలిపాడ్ స్థలాన్ని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్,డీఎఫ్ఓ రోహిత్ గోపిడి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి పరిశీలించారు.మన్ననూరులో పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం మే 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు అందుకు చర్యలను యుద్ధ ప్రాతిపదికన 24 గంటల పాటు సంబంధిత శాఖల బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలోనీ పోడు భూములను %ణఖీూ% రోహిత్ గోపిడి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పోడు భూముల ను పరిశీలించారు.భూగర్భ శాఖ అధికారులు బోర్ వేయడానికి గల ప్రాంతాలను గుర్తించే పనులు చేపట్టగా కలెక్టర్ పరిశీలించారు.మాచారం లో ముఖ్య మంత్రి సభ నిర్వహించడానికి గల ప్రాంతాలను జిల్లా ఎస్పీ, డి ఎఫ్ ఓ లతో పరిశీలించారు.ఈ సమీక్షా సమావేశంలో అచ్చంపేట ఆర్ డి వో మాధవి,గ్రౌండ్ వాటర్ ఎడి దివ్య జ్యోతి, డి టి డి వో ఫిరంగి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం, జగన్, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, ఐటిడిఏ అధికారి జాఫర్, ఆర్ అండ్ బి డి ఈ జలంధర్,అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర ,ఎంపీడీవో , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో కొత్త కమిటీలు

బూతు స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు
మేడిపల్లి మండలం 10 మే 2025ప్రజా గొంతుక ప్రతినిధి




2017 లోపే కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ఉండాలి,60 ఏండ్లు పైబడిన వారు అయ్యి ఉండొద్దు,ఏ స్థాయిలో పదవి కోరుకునే వారు ఆ స్థాయిలో పక్కా లోకల్ అయ్యి ఉండాలి,అటువంటి వారివే అయిదు పేర్లు పరిశీలనకు పంపండి అని అధిష్టానం ఆదేశాలు ఉన్నాయటలి తెలంగాణా కాంగ్రెస్ పార్టీలో బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, సంస్థగతంగా పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్న అధిష్టానందానిలో భాగంగానే సీనియర్ లకు, సిన్సియర్ లకు పదవులు ఇచ్చే దగ్గర అన్యాయం జరుగుతుంది అని గమనించిన అధిష్టానం,ఏఐసీసీ నేతను రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల ఇంచార్జి రూపంలో నీకాస్ అయిన మీనాక్షి నటరాజన్ హైదరాబాద్ కు పంపిందినటరాజన్ వచ్చిన దగ్గరనుండే నాయకులకు ఖర్చులు తగ్గినవి,బొక్కేలు లేవు, షాలువలు లేవు,ఫ్లెక్సీ లు లేవు,కాఖపట్టడాలు లేవు, కాళ్ళు మొక్కడాలు లేవు, ఏవోవో జోకడాలు అసలే లేవు, కష్టపడి పనిచేయడమే తప్పు, హైదరాబాద్ లో ఉండి ఆదేశాల మేరకు అని పోజులు కొట్టొద్దు, అటువంటి నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం,మీనాక్షి నటరాజన్ రాష్ట్ర అధ్యక్షులు కావాలి అంటే, పక్కనుండే కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారిని తెచ్చి తెలంగాణాకు అధ్యక్షులను చేస్తామా, అసలే చెయ్యము కదాజిల్లా అధ్యక్షులు పదవి కావాలంటే,ఆ జిల్లాలోని ఏదో ఒక మండలానికో,లేక పట్టణానికో వారే అయ్యి ఉండాలని,లి మండల అధ్యక్షులు కావాలంటే,ఆ మండలంలోని ఏదో ఒక గ్రామానికి చెందిన వారై ఉండాలని, వారు కొత్త వారై ఉండాలి అని నిబంధన ఉందిపట్టణాలల్లో అయితే వారు ఎన్నో వార్డుకు చెందిన వారు, గతంలో ఈయన పట్టణ అధ్యక్షులు కావడం వల్ల, ఆయన వార్డులో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఎన్ని ఓట్ల మెజారిటీ వచ్చింది, మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నిసార్లు కౌన్సిలర్ లను గెలిపించారు అని క్లియర్ గా చూడనున్న పరిశీలకులు, ప్రజలల్లో అతడి పలుకుబడి ఎలా ఉందొననే విచారణ కూడా జరిపే అవకాశం ఉంది,ఆ తర్వాతనే పేర్లు పరిశీలన చేస్తారని వినికిడి గ్రామాలల్లో, బూత్ లల్లో, వార్డు లల్లో కూడా పక్కడ్ బందీగా విచారణనల అనంతరమే పదవులు ఇవ్వడం జరుగుతుంది అని విశ్లేషకుల అంచనాలి



# సోషల్ మీడియా కన్వీనర్ ను సన్మానించినమాజీఎమ్మెల్యే గండ్ర

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 10 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ ఇటీవల ఎన్నికైన సందర్భంగా శ్రావణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు సందర్భంగా శ్రావణ్ కుమార్ కు మాజీ ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు అనంతరం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఉత్సాహంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపెల్లి నందం, మండల యూత్ అధ్యక్షులు మారెపల్లి మోహన్, శాయంపేట గ్రామశాఖ అధ్యక్షులు గాదె రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్, సీనియర్ నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, కరుణ్ బాబు, సొల్ల కిష్టయ్య, గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ లో ఘనంగా అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు అంగవైకల్య బిడ్డలకు సేవ చేస్తున్న మాతృమూర్తులను ఘనంగా సన్మానించిన నీలం మధు

**ప్రజా గొంతుక న్యూస్ మే 10**

కనిపించే దైవంకని పెంచే మాతృ మూర్తి అమ్మ బిడ్డల ఎదుగుదలే అమ్మకు వెలకట్టలేని సంతోషంనీలం మధు ముదిరాజ్ ఇస్నాపూర్ లో ఘనంగా అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలుఅంగవైకల్య బిడ్డలకు సేవ చేస్తున్న మాతృమూర్తులను ఘనంగా సన్మానించిన నీలం సృష్టిలో తల్లి ప్రేమ ఎంతో గొప్పదని మనకు కనిపించే దైవం మనను కని పెంచిన మాతృ మూర్తి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు మే 12వ తేదీ అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని కండర క్షీణిత వ్యాధి బాధితుల సంఘం వ్యవస్థాపకులు యం రవికుమార్ ఆధ్వర్యంలో గత పదహారు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఈ రోజు శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రామాలయం ఆవరణలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో మరచిపోలేని పాత్ర పోషించిన మన అమ్మకు ప్రత్యేకంగా ఇచ్చే రోజు అంతర్జాతీయ మాతృ దినోత్సవం అని అన్నారు అమృతం ఉందో లేదో అది ఆయుష్షు పోస్తుందో లేదో తెలియదు కానీ అమ్మ మాత్రం తన ఆయుష్షును సైతం మనకే పోస్తుందన్నారు బిడ్డలుగా మనం నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటుందని మన బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తుందని జీవితాంతం పిల్లలే తన సర్వస్వంగా భావించే అమ్మ ప్రేమను మించిన ప్రేమ ప్రపంచంలో మరొక్కటి లేదని కొనియాడారు మనల్ని కనీ పెంచీ పెద్ద వాళ్లను చేసి మంచి భవిష్యత్తు ఇచ్చిన అమ్మకు ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేమన్నారు బిడ్డల ఆనందమే తనకు వెలకట్టలేని సంతోషంగా జీవితాంతం ఆమె సర్వస్వాన్ని బిడ్డల కోసం అర్పించే తల్లిని మించిన దైవం మరొకటి లేదని పునరుద్ఘాటించార నవ మాసాలు మోసి కని పెంచి మనల్ని ప్రయోజకుల్ని చేసిన అమ్మ ముఖంలో సంతోషం ఉండేలా చూసుకుంటే కొంతైనా అమ్మ రుణం తీరుతుందన్నారు తన తల్లి తనకు నేర్పిన ఓనమాలు మంచి పనులతోనే తాను జీవితంలో ఈ స్థాయికి ఎదిగానని వివరించారు దురదృష్టం కొద్ది తన తల్లి తండ్రులను ఒక్క రోజు వ్యవధిలో కోల్పోయానని కంట తడి పెట్టారుమా అమ్మ ఇచ్చిన స్ఫూర్తితో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆడబిడ్డలలో నా మాతృ మూర్తిని చూసుకుంటున్నానన్నారుఅంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులని ఆయన అభినందించారు కండర క్షీణిత వ్యాధి బాధితుల సంఘానికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు దివ్యాంగులు సంగారెడ్డి డి ఆర్ డి ఏ ఏ పి డి జంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం టీచర్ శిరీష మెట్టు శ్రీధర్ ఎన్ శ్రీనివాస్ వి నారాయణ రెడ్డి మన్నే రాఘవేంద్ర ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు












ప్రజా గొంతుక

ఆదివారం 11 మే 2025

# ఆపరేషన్‌సిందూరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఉన్మాదం తలకెక్కిన పాకిస్తాన్
మతోన్మాదంతో మదమెక్కిన పాపిస్తాన్
ఇది మేకపోతు గాంభీర్యం ప్రదర్శించే పిరికిస్తాన్
దుర్మార్గమైన దాయాది దేశమ్
కుట్రలకు కుతంత్రాలకది ఆలవాలమ్

ఆ దేశం ఏర్పాటులోనే రక్తపుటేరులు పారించినది
వేలాదిమంది హిందువుల ప్రాణాలతీసింది
రైలు పెట్టెలను శవాల దిబ్బలుగా మార్చేసింది
చిన్నాపెద్దా ఆడబిడ్డల మానాల తోడేసింది
నిర్దాక్షిణ్యంగా గుళ్ళు గోపురాల కూల్చేసింది
దుష్ట చతుష్టయమైన దేశం ఈ పాపిస్తాన్

నిత్యం బాంబుల మోతలు మ్రోగిస్తూ
ఉగ్రవాద చొరబాటుదారుల ఎగదోస్తూ
తూటాలు కురిపిస్తూ అమాయకుల ప్రాణాలుతీస్తూ
మహిళల నుదుటి సిందూరాన్ని తుడిచేస్తున్న
ఈ రాక్షస పాపిని మట్టుపెట్టే సమయమొచ్చింది

మన భారత జవానులు నిప్పు కణికలై
రణభేరి మ్రోగిస్తూ కదిలింద్రు ఫిరంగులై
ముంబైలో ధమనకాండకు పాల్పడ్డవారిని
యూరిలో జవాన్ల ప్రాణాల తీసినవారిని
పహల్గాంలో మతమడిగి చంపిన వారిని
జై హిందని నినదిస్తూ హరహర మహదేవని గర్జిస్తూ
నలుదిక్కుల నక్కినవారిపై బాంబులు వేసింద్రు
నరహంతక ఉగ్రవాదుల తునాతునకలుచేసింద్రు
ఉగ్రవాద అంతం భారత్ పంతమని చాటి%శీ%ద్రు
మీచే దగాపడ్డ మా ఆడబిడ్డలకు సిందూర్ దిద్ది%శీ%ద్రు

శివమెత్తిన శివంగులు మా ఖురేషీ వ్యోమికలు
అపర చాణక్యులు మా త్రివిధ దళాదికారులు
లోక నాయకుడు మా నరేంద్రమోదీలు
ప్రాణాలిచ్చే దేశభక్తులున్న దేశ%శీ% మాది
ఖబర్దార్.. పాకిస్తాన్ ఇకనైనా బుద్ధి మార్చుకో
రచన :- మండికారి బాలాజీ అడ్వకేట్ కవి,చిత్రకారులు





# కనులపండుగగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 10 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు కొప్పుల గ్రామానికి ఎల్లవేళలా ఉండాలని గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు అనంతరం పూజారులు తీర్థప్రసాదాలు ఎమ్మెల్యేకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఏర్కొండ శంకర్, టిఆర్పిఎస్ మండల అధ్యక్షులు సామల మధుసూదన్, మాజీ సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జలమండలి అశోక్ రెడ్డి కి వినతిపత్రం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మే 10,


ఈరోజు ఖైరతాబాద్ లో ఉన్న జలమండలి కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కార్యాలయంలో అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రపురం డివిజన్లో ఉన్న డ్రైనేజీ సమస్యల గురించి వివరించి,ఇంకా మిగిలి ఉన్న డ్రైనేజీ లైన్ ల గురించి వినతపత్రం ఇచ్చిన రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .మొన్ననే కొన్ని డ్రైనేజీ లైన్ కొరకు నిధులు మంజూరు చేసినందుకు ఎంతగానో కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ .త్వరలోనే డివిజన్ పలు ప్రధానసమస్యలు అన్ని వారం రోజులలో పరిష్కార దిశగా పనులు ప్రారంభం అవుతాయి అని కార్పొరేటర్ తెలిపారు.



# ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు

ఆదర్శ పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిబా.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజహిద్ పూర్ ఆదర్శ పాఠశాల/జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు ఈ నెల 5వ తేదీ నుంచి 20వ,తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిబా తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముజహిద్ పూర్ ఆదర్శ కళాశాలలో మొత్తం 4 (ఎంపీసీ,బీపీసీ,ఎంఈసి,సిఇసి) గ్రూపులు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రతి గ్రూప్ లో 40 సీట్ల చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నాయని,పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అందరూ అప్లై చేసుకోవడానికి అర్హులు.పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయటం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను 26న వెబ్సైట్లో ఉంచుతామని,27 నుంచి 31వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని అన్నారు.జూన్ 2వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.విద్యార్థులు వెబ్సైట్ ద్వారా ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వివరాలకు 9849011649 లేదా 9440420045 సంప్రదించాలని కోరారు.




# మధిర టౌన్ రూరల్ మండల వార్డు మరియు గ్రామ టీడీపీ కమిటీలు.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు నిన్న సాయంత్రం 6 గంటలకు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన మధిర నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు మధిర టౌన్ బాధ్యులు మల్లాది హనుమంతరావు మధిర రూరల్ మండలం బాధ్యులు మార్నీడు పుల్లారావు సమక్షంలో వార్డు కమిటీలు గ్రామ కమిటీలు వేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ ది 27, 28/5/2025న కడపలో జరగబోయే మహానాడు నాటికి జిల్లాలోని అన్ని కమిటీలను పూర్తిచేసుకుని కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ టీడీపీ బాధ్యులు వేమూరు సునీల్ పట్టణ ముఖ్యులు చెరుకూరి కృష్ణారావు వంగాల రామకోటి గడ్డం రమేష్ చావాశివాజీ వాసిరెడ్డి నాగేశ్వరావు మన్నేపల్లి రత్నకుమారి కోనేరు రాణి అంగడాల పార్వతి స్వాతి గద్దల ప్రకాష్ రావు వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి జమ్ముల కోటేశ్వరరావు పోతినేని కోటేశ్వరరావు మరియు కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీమృతి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు రాములు అనే ఉపాధి హామీ కూలి గుండె పోటుతో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.వారి వివరాల ప్రకారం మృతుడు రాములు ఈ నెల 8న ఉదయం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పథకం పనికి వెళ్ళాడు.అక్కడే పని చేస్తుండగా సుమారు 9గంటల సమయంలో గుండెలో నొప్పి రావడంతో పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ సూచన మేరకు కుటుంబ సభ్యులు రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు.అతని పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ సైతం వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదర బాద్ గాంధీ ఆసుపత్రి కి తరలించారు.కాగా శనివారం అనగా ఈ రోజు ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.కాగా మృతుడు కుటుంబం పేద కుటుంబం కావున కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో భైరం నవీన్ అనే వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 60,000/ చెక్కు పంపిణీ చేసిన రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్,(సీఎం రిలీఫ్ ఫండ్) లబ్ధిదారునికి చెక్కును పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సలహాదారుడు కడుమూరి రాంరెడ్డి,కంగారి రవి,బుక్క జావీద్, భైరం మహేపాల్,లొడ్డ గోపాల్ మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది.



# మదర్ థెరీస్సా సేవ సదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



వైరా వాస్తవ్యులు డాక్టర్ చెదల మోజస్ సోదరుడు డెహరాడూన్ లో ఉంటున్న చెదల ఆరోన్ గడ్డం బ్లేస్సి దంపతులు మధిర లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.ఆరోన్ బ్లేస్సి మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉంటూ మీరు చేస్తున్న వర్క్ లో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము ఆరోన్ బ్లేస్సి మదర్ థెరిస్సా సేవాసదనము నందు మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423 9000328300.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు రాండి...

మాజీ ఎమ్మెల్యేలను ఆహ్వానించిన అంబేద్కర్ కమిటీ
తిరుమలాయపాలెం ప్రజాగొంతుక న్యూస్.





ఈనెల 16వ తేదిన మండలం పరిధిలోని హస్నాబాద్ గ్రామాల్లో జరగబోయే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహఆవిష్కరణ.కార్యక్రమాని భారీ ఎత్తున. ఆ గ్రామ అంబేద్కర్ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక. ఎమ్మెల్యే. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యేలనూ బహుజనులు అంబేద్కర్ అభిమానులను మరియు ప్రజాప్రతినిధులను భారీ ఎత్తున. ఆహ్వానిస్తున్నారు .ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామాల్లో ఈనెల 16వ తేదిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నేపథ్యం లో బిఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని . హస్నబాద్ గ్రామ అంబేద్కర్ కమిటీ సభ్యులు శనివారం ఖమ్మం నగరంలోని వారి స్వగృహంలో వారిని కలిసి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు హాజరవ్వాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో. మాగి వెంకన్న. (ప్రొఫెసర్). ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు . మాగి వెంకన్న, కీసర సంకీర్తన్ రెడ్డి, మాగి వెంకన్న (చిన్న). మాగి లక్ష్మయ్య, మాగి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు,

# గోపా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

జిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్ ప్రజా గొంతుక న్యూస్,(మే10) సూర్యాపేట:



గౌడ ప్రొఫెషనల్ ఆఫీషియల్స్ జిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు గా, నాతి సవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా చీకూరి కృష్ణ గౌడ్, గోపగాని గిరి గౌడ్, బండి సైదులు గౌడ్, నామాల గురుమూర్తి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యరగాని లక్ష్మయ్య గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా రాపర్తి మహేష్ గౌడ్, భూపతి నారాయణ గౌడ్, దోరెపల్లి రమేష్ గౌడ్, అంతటి వెంకన్న గౌడ్, జిల్లా కోశాధికారిగా ఐతగాని రాంబాబు గౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మారగాని వెంకన్న గౌడ్, మారగాని శంకర్ గౌడ్, మల్లం రమేష్ గౌడ్, లను గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ ఎస్ స్కూల్లో శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పూర్తి స్థాయి కమిటీని ప్రకటించారు. ఈసీ సభ్యులు గా బూర సుధాకర్ గౌడ్, కొన్నె మంజుల గౌడ్, గుణగంటి సురేందర్ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, యమ గాని సూర్యం గౌడ్,లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గోపా బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు



# పలు కార్యక్రమాలకు హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబారుపేట గ్రామంలో షేక్ నాగుల్ మీరా బేగం దంపతుల కుమారుడు షేక్ బాబా సిద్ధిషా ల నిఖా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మధిర మండలం దెందుకూరు గ్రామంలో కందుకూరి కుమార్తె ఓణీలు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను కానుకగా అందించారు.ఈ కార్యక్రమంలో దేవిశెట్టి రంగారావు ఏ పీ సి ఎస్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి ఎర్రగుంట రమేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ పగిడిపల్లి దేవిడ్ పరిమి బెంజిమెన్ దోర్నాల కృష్ణ సగ్గుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీరు మేము అందరం కలిసిప్రజలకు సేవ చేద్దాం

" మునుగోడు నియోజకవర్గం శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్ద అంబర్పేట లోని వీఆర్సీ కన్వెన్షన్ హాల్లో జరిగిన పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల కోసం టిఆర్ఎస్ పాలనలో ఉన్నప్పుడు అసెంబ్లీ సాక్షిగా జీతాలు పెంచాలని కొట్లాడిన15వేల నుండి 28 వేలు పెంచారు.ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా12 మంది ప్రతిపక్ష నాయకుల్ని టిఆర్ఎస్ తీసుకెళ్తే ,ఉన్న ఆరుగురం ఎమ్మెల్యేలం ప్రతిపక్షంగా ఉండి టిఆర్ఎస్ పాలనపై కొట్లాడినం. మంత్రి సీతక్క ఉన్నంత వరకు మీకు అన్యాయం జరగదు.చాలీచాలని జీతాలతో బిల్లులు రాకపోయినా సొంత నిధులు ఖర్చుపెట్టుకుని గ్రామాలను పరిశుభ్రంగా చేస్తున్నారు.మీరు ధైర్యంగా ఉండండి ఇది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పేదల కోసం మీలాంటి చిన్న చిన్న ఉద్యోగుల కోసం మీ జీవితాలలో వెలుగులు నింపడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.మంత్రి సీతక్క ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరిస్తుంది.మీతో పాటు మేము ఉంటాంమీలాంటి వాళ్ళని ఆదుకునే వాళ్ల కోసమే ఈ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది.నాటి బిఆర్ఎస్ పాలనలో సమస్యలు చెప్పుకోవడానికి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదు.కానీ ప్రజా ప్రభుత్వంలో మీ సమస్యలు చర్చించడానికి మంత్రులందరూ, ముఖ్యమంత్రి అందుబాటులో ఉంటారు.నేను మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులతో మీటింగ్ పెట్టి వాళ్ల సమస్యలు విన్నాను.మీకు ఏ సమస్యలు ఉన్నా కూడా మేము పరిష్కరిస్తామని అన్నారు.టిఆర్ఎస్ వాళ్లు బుగ్గ కారు సైరన్ లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతూ... మిమ్మల్ని రెచ్చగొడుతున్నారు.మీరు మేము అందరం కలిసి ప్రజలకు సేవ చేద్దాం ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు జోడెడ్ల లాగా పనిచేసినప్పుడు ప్రజల సంతోషంగా ఉంటారు.పంచాయతీ కార్యదర్శులే పల్లెలకు పునాది లక్షల రూపాయలు సొంత డబ్బులు తీసుకొచ్చి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. వారు ఖర్చుపెట్టిన బిల్లులను రిలీజ్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమములో మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రి సీతక్క,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ఎమ్మెల్సి కోదండరామ్,పంచాయితీ కార్యదర్శుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గోపా బలోపేతానికి కృషి చేయాలి

గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ రాబోయే కాలంలో బిసీ రాజ్యం ఏర్పడటం తథ్యం
ప్రజా గొంతుక న్యూస్,(మే10) సూర్యాపేట జిల్లా ప్రతినిధి:

గోపా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ ఎస్ స్కూల్ లో గౌడ్ అఫీషీయల్స్%డ% ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం శనివారం జిల్లా కన్వీనర్ అల్లాడి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న, దివంగత ధర్మభిక్షం చిత్రం పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా చైతన్యానికి నాంది పలికిందని అన్నారు.బహుజన విప్లవ వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న, గీతన్నల స్వరం, కామ్రేడ్ ధర్మ భిక్షం ల ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.పేద గౌడ్ కుటుంబాల పిల్లలు,విద్య,ఉపాధి అవకాశాలు పొందేలా గోపా కృషి చేస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో బిసీ ల రాజ్యం ఏర్పడటం తథ్యమని చెప్పారు.రాజకీయాలకు అతీతంగా గౌడ్ ల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.గౌడ్స్ అన్ని రంగాల్లో రాణించేలా గోపా ఒక వేదిక లాగా పని చేస్తుందని అన్నారు. గోపా ను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. మద్యం దుకాణాల్లో గీత కార్మికుల కుటుంబాలకు పూర్తిస్థాయిలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోపా కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కారింగుల బిక్షమయ్య గౌడ్,చీకూరి సత్యం గౌడ్, రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ పులుసు సాయిబాబా గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడిపూడి సాయి వేణు గౌడ్, సంయుక్త కార్యదర్శి మీరయ్య గౌడ్, అడిషనల్ పి పి నాతి సవిందర్ గౌడ్, కార్యక్రమాల గో పా నాయకులు, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ అభినందనీయం పసునూరి యుగేందర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 10 కొండమల్లేపల్లి.



ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు శనివారం కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కొండమల్లేపల్లి మండల ఎంఈఓ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంఈఓ తో కలిసి యుగంధర్ రెడ్డి మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల అత్యధిక మార్కులు సాధించాలని అన్నారు .అందులోనూ అమ్మాయిలే పై స్థాయి సాధించడం అభినందనీయమన్నారు .ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను గుర్తించి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు .ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన జె సహస్ర ఎస్సీ గురుకుల 574, ఆర్ అనూష ఎస్టి గురుకుల 570, బొడ్డుపల్లి స్పందన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 561, ఎం దివ్య మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల 551 ,ఈ రూప కేజీబీవీ 476 , ఎస్ స్వాతి చింతకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 438 మార్కులు సాధించిన సందర్భంగా అభినందించారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆర్ నాగేశ్వరరావు, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు రమావత్ లాలు నాయక్, మాజీ ఎంపిటిసి గణపురం వెంకటేశ్వర్లు ,హెల్పింగ్ హాండ్స్ సభ్యులు కూన భానుచందర్, కొలనుపాక యుగేందర్, నాగార్జున రెడ్డి ,దండు రవికుమార్ ,ఇస్లావత్ సురేష్ ,భూతరాజు అంజన్ కుమార్ ,భరత్ , శివ కుంభం గిరి,భూతరాజు ఆంజనేయులు, బొడ్డుపల్లి ముత్యాలు, ఆదాసు మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నృసింహ జయంతి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 10 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని వేణి సోంపురం గ్రామంలో పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలిసిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయ ఆవరణంలో శ్రీ నృసింహ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అభిషేకాలు, పూజలు నిర్వహించిన అనంతరం రథోత్సవం నిర్వహించారు. అలాగే శ్రీ సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాల్గొని పూజలు తిలకించారు.

# కైదమ్మకుంటచెరువును పరిశీలించినఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 10 (ప్రజాగొంతుక) :



హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారుతుందని, వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అన్నారు.కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని అన్నారు. కైదమ్మ కుంట చెరువుకు దశ దిశ మారిందని, ఎన్నో ఏండ్ల సమస్య తీరుతుందని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల బ్రతుకులలో ఆనందం

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్ కోరపల్లి గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి తెల్ల రేషన్ కార్డు సన్న బియ్యంతో పేదల కుటుంబాల్లో ఆనందం నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వచ్చిందని ముఖ్యంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందిస్తూ వారి కళ్ళల్లో ఆనందం చూసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిందని కోరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు పది సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్నప్పటికీ అప్పటి ప్రభుత్వ అధికారులు స్పందించలేదని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందిస్తూ వారికి సన్నబియ్యాన్ని కూడా అందిస్తుందని తెలిపారు గతంలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోగా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇప్పించడం జరిగిందని ఇంకెవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ గారి దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# ఆపరేషన్ సింధూర్ సంఘీభావ ర్యాలీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 10 (ప్రజాగొంతుక) :




జమ్మూ కాశ్మీర్లో విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన యువతేజం మురళి నాయక్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈరోజు మియాపూర్ డివిజన్ లో ఆపరేషన్ సింధూర్ ర్యాలీకి సంఘీభావం తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ లో 9 ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని రవి కుమార్ యాదవ్ ప్రశంసించారు.పాకిస్తాన్ మనదేశంలోని ఎయిర్ పోర్టులను టార్గెట్ చేసుకొని చేసిన దాడులను భారత సైన్యం గట్టిగా తిప్పికొట్టిందని తెలుపుతూ, ఆపరేషన్ సింధుకు సంఘీభావంగా మియాపూర్ బొల్లారం చౌరస్తా నుండి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా భారత ఆర్మీకి బలం చేకూర్చే విధంగా కులాలకు, మతాలకు ,అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ఏకమై తమ మద్దతు తెలపాలని తెలిపారు అంతేకాకుండా పోరాటంలో భారత ఆర్మీ గెలవాలని అన్ని డివిజన్లో పూజలు ,అర్చనలు, ప్రార్థనలు చేసి భారత ఆర్మీకి ఆ భగవంతుని అండదండలు పుష్కలంగా ఉండే విధంగా మనమంతా మద్దతు ప్రకటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అభిరామ్, ప్రభాకర్, లక్ష్మణ్, గణేష్ సురేష్, శ్రీనివాస్, రాము, విజయేందర్, భాష, నాగులు మొదలగు వారు పాల్గొన్నారు

# క్రీడాకారులకు బిస్కెట్ల పంపిణీ

పోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో బిస్కెట్లు పంపిణీ.
వలిగొండ :మే 10 : ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో నీ శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మైదానంలో 10 వ రోజుకొన సాగుతుంది కావున గ్రామీణ బాలబాలికలకు వాలీబాల్, ఖో ఖో వంటి ఆటలను ఆడిపించడం జరుగుతుంది. శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు శనివారం రోజున దాత హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, నాగేల్లి వలి, పబ్బు స్వామి గౌడ్, మైసొల్లశ్రీకాంత్, ఎడవెల్లి అనిల్, మైసొల్ల శంకర్, బాలరాజ్, గాడిపల్లి అశోక్ , హై స్కూల్ క్యాంపు పిడి స్వామి రాజ్, క్యాంపు ఇన్చార్జ్ పోలేపాకసాయికుమార్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ను కలిసిన మాధవ హిల్స్ 2, శిల్పా వ్యాలీ వాసులు

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 10 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి డివిజన్ లోని మాధవ హిల్స్ 2, శిల్పా వ్యాలీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ వారు నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్స్టన్ పార్క్ కార్పొరేటర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ నూతనంగా అధ్యక్షులుగా లుగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ వాసుల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్డు, ఐమాస్ లైట్స్ తదితర డిమాండ్ లను సానుకూలంగా స్పందిస్తూ సాయిశక్తుల కృషి చేస్తానని అన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగాల అధికారులను ఫోన్ లో ఆదేశించారు. అనంతరం మాధవ హిల్స్, శిల్పా వ్యాలీ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మాధవ హిల్స్-2 ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ గోపిచంద్, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, మెంబర్స్ సంతోష్, రామచంద్రారెడ్డి, వెంకట్, శిల్పావ్యాలీ జనరల్ సెక్రటరీ భవాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివాపాడిశెట్టి, జాయింట్ సెక్రటరీ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు కరాటే పోటీల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక /బంజారాహిల్స్/ మే/ 10




రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 30వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు.ఎంపీ రవిచంద్ర తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకట నర్సమ్మ గార్ల జ్ఞాపకార్థం సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే-దూ అకాడమీ ఇండియా ఈ పోటీలను నిర్వహిస్తున్నాయి.అకాడమీ జాతీయ అధ్యక్షులు, ఎంపీ రవిచంద్ర సౌజన్యంతో ఈ పోటీలు జరుగుతాయి.ఖమ్మం వర్తక సంఘం భవనం ప్రాంగణంలో వచ్చే నెల (జూన్) ఒకటవ తేదీన ఉదయం 9గంటలకు ఎంపీ వద్దిరాజు, అకాడమీ ఛైర్మన్ ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఈ పోటీలను ప్రారంభిస్తారని జల్లెల శ్రీనివాసరావు తెలిపారు.

# ఉత్తమ వైద్యురాలిగా డాక్టర్ శ్వేతకుబిగ్‌టీవీ అవార్డు

మంత్రుల చేతులమీదుగా అవార్డు ప్రదానం %-% లీమ్స్ హాస్పిటల్‌కు గర్వకారణం
హైదరాబాద్, మే 10(ప్రజా గొంతుక)




వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న శంషాబాద్‌కు చెందిన లీమ్స్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ శ్వేతకు రాజ్ న్యూస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు "ఉత్తమ వైద్యురాలు" అవార్డు లభించింది.ఈ అవార్డును రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ శ్రీధర్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా హైదరాబాద్‌లో జరిగిన సభలో ఆమెకు అందజేశారు.సేవకు ప్రతిఫలంగా ఇవే గౌరవాలు" మంత్రి డాక్టర్ శ్రీధర్ బాబు"వైద్యులు నిత్యం ప్రజల ప్రాణాల కోసం పాటుపడుతున్నారు. అలాంటి వారి సేవకు గుర్తింపు దక్కడం మన సమాజానికి గర్వకారణం. డాక్టర్ శ్వేత వంటి యువ వైద్యులు మరిన్ని సేవలందించాలన్నది నా ఆకాంక్ష," అని మంత్రి డాక్టర్ శ్రీధర్ బాబు పేర్కొన్నారు.మహిళా వైద్యురాలిగా ఆదర్శంగా నిలుస్తున్నారు, మంత్రి సీతక్క"వైద్యరంగంలో మహిళలు ప్రతిభ చూపిస్తున్న తీరుతో తెలుగు మహిళల సామర్థ్యం కనిపిస్తోంది. డాక్టర్ శ్వేత దానికి ఉదాహరణ. ఆమె సేవలు మరింత మందికి ప్రేరణ కలిగిస్తాయి," అని మంత్రి సీతక్క ప్రశంసించారు."ఈ అవార్డు మా టీమ్‌కి ప్రోత్సాహం" లిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్"డాక్టర్ శ్వేతకు లభించిన ఈ అవార్డు మా లీమ్స్ హాస్పిటల్ కుటుంబానికి గర్వకారణం. ఇది కేవలం ఆమె వ్యక్తిగత గౌరవమే కాదు, మా మొత్తం వైద్య బృందానికి మద్దతు ఇచ్చే పురస్కారం. రోగుల పట్ల మానవతా ధోరణి కలిగి పనిచేస్తూ మెరుగైన వైద్యం అందించడం మా లక్ష్యం," అని లీమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ తెలిపారు.వైద్య రంగం కోసం అంకితభావంతో సేవలందిస్తున్న వారిని గుర్తించాలనే లక్ష్యంతో రాజ్ న్యూస్ ఈ అవార్డులను ప్రతి సంవత్సరం అందజేస్తోంది. ఈ ఏడాది అవార్డు గ్రహీతలలో డాక్టర్ శ్వేత ప్రముఖ స్థానం దక్కించుకున్నారు.



# నూతనఎస్ఐనుమర్యాదపూర్వకంగా కలిసిన బీపీ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఇటీవల బోనకల్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ పొదిలి వెంకన్న ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ. నాయక్. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. బదులుగా వెంకన్న బీపీ నాయక్ వర్కింగ్ స్టయిల్ గురించి మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖగోళ శాస్త్ర పరిజ్ఞానం అవగాహన వర్క్ షాప్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయం లో నిర్వహిస్తున్నఆవిష్కార్ వేసవి శిక్షణా శిబిరం లో భాగంగా 7,8,9 తేదీలలో ఖగోళ శాస్త్ర పరిజ్ఞానం (స్పేస్ సైన్స్) పై అవగాహన కల్పించుటకు శ్రీకాంత్.పంజాల (యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా - యు ఎస్ ఏ గురు దేవ్ విద్యాలయానికి వచ్చి వర్క్ షాప్ నిర్వహించారు.వీరు ఆధునిక టెలిస్కోప్ ద్వారా గ్రహాల గమనం, గురు గ్రహం స్టార్ మ్యాపింగ్ మొదలైన స్పేస్ అద్భుతాలను పరిచయం చేసారు.ఈ మూడు రోజుల వర్క్ షాప్ నందు మొదటి రోజు మూన్ మ్యాపింగ్,విశ్వం పుట్టుక, గ్రహాల గమనం, స్పేస్ మెషిన్ల గురించి సమగ్ర విశ్లేషణ చేసినారు అదేరోజు సాయంత్రం చంద్రుడిని టెలిస్కోప్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు చూపించినారు. రెండవ రోజు స్టార్ మ్యాపింగ్ ను విద్యార్థులచే తయారు చేయించారు. మూడవ రోజు సన్ డైల్ తయారుచేయించి, సాయంత్రం గురు గ్రహం చంద్రుడిని టెలిస్కోప్ ద్వారా చూపించినారు . ముగింపు కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వర్మ,సబ్ ఇన్స్పెక్టర్ నర్సిరెడ్డి పాల్గొని ఇంత చక్కటి కార్యక్రమం చేయటం అభినందనీయం అనీ మరియు పిల్లల్లో సృజనాత్మకశక్తి పెరగటానికి , వారి ఆలోచనలలో సశాస్త్రీయత పెరగటానికి ఎంతో దోహద పడతాయని తెలియజేసారు.మూడు రోజుల పాటు తమ విలువైన సమయాన్ని కేటాయించి మన గురుదేవ్ విద్యాలయం లో ఇంత జ్ఞినదాయకమైన వర్క్ షాప్ నిర్వహించినందుకు గాను శ్రీకాంత్ పంజాల ని ప్రధానోపాధ్యాయులు హెచ.జి.వి ప్రసాద్,అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం వి సుబ్రహ్మణ్యం, జి. శ్రీనివాస్. ఉపాధ్యాయ బృందం సత్కరించారు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.









# ఘనంగా ప్రారంభమైన బీచుపల్లి,ఆంజనేయస్వామిబ్రహ్మోత్సవాలు..

ఆలయపరిపాలనఅధికారి రామన్ గౌడ్.
ప్రజా గొంతుక ప్రతినిధి/జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబ గద్వాల జిల్లాఎర్రవల్లిమండలం బీచుపల్లిగ్రామంలోనిలయమైనశ్రీశ్రీశ్రీబీచుపల్లి ఆంజనేయస్వామిబ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగాప్రారంభమయ్యాయి.మే14.2025వ వరకు(ఐదు)రోజులపాటు బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీసభ్యులు జరిపించనున్నారు. కార్యక్రమంలోభాగంగాశనివారంఉదయంపంచామృతాభిషేకం,వాస్తుపూజ,వాస్తుహెూమం,అగ్నిప్రతిష్ఠ,ధ్వజారోహణం, బలిహరణం రాత్రికి తెప్పోత్సవంతో పాటు బ్రహ్మోత్సవాలుప్రారంభం అయ్యాయి. 11న పంచామృతాభిషేకం, స్వామివారిఉపనయనం,రాత్రికి ప్రభోత్సవం, 12నమధ్యాహ్నం12.15 గంటలకు సీతారాముల కల్యాణం,సాయంత్రం రథంగ హెూమం,9.00 గంటలకు కుంభం,రాత్రి 10కిరథోత్సవంఘనంగా జరిపించనున్నారు. 13నచౌకిసేవ,రాత్రికిప్రభోత్సవం14న అమృత స్నానము,పంచామృతాభిషేకం,రాత్రికి పల్లకీసే వతోబ్రహ్మోత్సవాలుముగియనున్నాయనీఆలయకమిటీసభ్యులుతెలియజేశారు. అనంతరం ప్రతిశనివారంనెలరోజులపాటుభక్తులుస్వామికి పిండివంటలతోనైవేద్యాలుసమర్పించిమొక్కులు చెల్లించుకోనున్నారని ఆలయ వ్యవస్థాపక వంశీయులు డీకే భరత సింహారెడ్డి,మేనేజర్ రామన్ గౌడ్,అర్చకులు ప్రహ్లాద చారి,మారుతి సందీప్ లు తెలిపారు.శ్రీశ్రీశ్రీబీచుపల్లిఆంజనేయ స్వామి వారిచరిత్ర.శ్రీకృష్ణ దేవరాయల వారి గురువులైనవ్యాసరాయల వారు చాలా ప్రసిద్ది చెందినవారు.వీరుదినమునకు ఒక ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ చేయనిదే నిదురించెడి వారు కాదు. వీరు ప్రతిష్ఠ చేసినఆంజనేయస్వామి విగ్రహములకుఒకప్రత్యేక లక్షణము ఉన్నది. విగ్రహము ఇరువైపుల శంఖు,చక్రములువుండుటవలన వ్యాసరాయుల వారువిగ్రహప్రతిష్ఠచేసారనినిదర్శనము.ఈఆంజనేయస్వామివారివిగ్రహప్రతిష్ఠ16వశతాబ్దంన జరిగిందని చారిత్రక పరిశోధకులునిర్వహించినారు. ఈ ఆంజనేయ స్వామివారువ్యాసరాయలవారికికలలోకనిపించి రేపుఉదయమున నన్ను దర్శించుటకు ముందుగాఎవరువస్తారో వారినే నాకు ప్రతి రోజూ పూజలుచేయుటకునియమించమనిఆదేశించారు.మరుసటిఉదయముదర్శనమునకుమొదట ఒక పశువుల కాపరి పశు వులను మేపుతూ అటుగా వచ్చి స్వామి




వారినిదర్శించుకున్నాడు.వ్యాసరాయలవారుఅతనినేపూజారిగానియమించెను.అతడుబోయికులస్తుడు.అతనిపేరుబీచుపల్లి.రానురానుఈదేవస్థానమునకు బీచుపల్లి రాయుడనిపేరువచ్చినది.ఈదేవస్థానముచుట్టుముట్టుప్రాంతములలో చాలా మందికి బీచుపల్లి అనుపేర్లుకలవు.వ్యాసరాయలచే ప్రతిష్ఠజరిగిన బీచుపల్లిఆంజనేయస్వామి వారిని గద్వాల సంస్థానపురాజులుకూడాప్రతిదినముదర్శించుకునేవారనిచరిత్రచెబుతుంది.



# ఘనంగా శోభాయాత్ర

ప్రజా గొంతుక న్యూస్,(మే10) సూర్యాపేట :

ఉండ్రుగొండ లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయంలో జరిగే స్వామి వారి జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం సంతోషిమాత దేవాలయం నుంచి పురవీధుల గుండా కొత్తబస్టాండ్ వరకు స్వామి వారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అడుగడుగునా స్వామివారికి మంగళహారతులు పట్టి నీళ్లు ఆరబోసి కొబ్బరి కాయలు కొట్టారు. కోలాట భక్త బృందంచే నిర్వహించిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు, గిరిదుర్గం అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు ఆదుర్తి రామయ్య, బందకవి కృష్ణమోహన్, కలకోటి నర్సయ్య, చింతల మల్లయ్య, మురళి, గోపాల కిషన్ రావు, ఆకారపు మురళీకృష్ణ, వాసా కృష్ణ, బోనగిరి విజయ్ ఉమార్, పబ్బ ప్రకాష్, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, మహేశ్వరం రవిచంద్ర, చకిలం వెంకటేశ్వర్లు, చకిలం నిర్మల, గుండా శ్రీనివాస్, గోపారపు రాజు, దేవరశెట్టి సోమయ్య, అబ్బూరి వినోద్, అర్చకులు కృష్ణమాచార్యులు, యాదగిరి ఆచార్యులు, మనోహర శర్మ తదితరులు ఉన్నారు.

# ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట మే 10)

ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన జనుముల శివరాములు (35) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.శనివారం గ్రామ శివారులోని కొత్తకుంట వద్ద ఉపాధి హామీ పనుల కోసం కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అందరూ కలిసి వెళ్లారు.అందరూ పనులు చేస్తుండగా శివరాములు కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలో ఉన్న వాటర్ షెడ్ చెక్ డ్యాం వద్దకు వెళ్ళాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు.అతను రాక పోయేసరికి కుటుంబీకులు చెక్ డ్యాం వద్దకు వెళ్లగా ఒడ్డున చెప్పులు, దుస్తులు కనిపించాయి.నీటిలో గాలించగా మృతదేహం కనిపించింది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి భార్య పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలుకల్పించాలి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్
ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల

కేంద్రంలోని రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్.ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ సన్నరకం ధాన్యాన్ని ఎండబెట్టి తూరుపాలవేసి కాంటా వేయాలని సూచించారు మరియు అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా కవర్స్ కప్పుకోవాలని రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రం వద్ద మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు.ధాన్యం ఆరిన వెంటనే కాంటాలు వేయాలని రైతులకు సూచించారు.సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా పొందాలని మధ్య దళారులను ఆశ్రయించవద్దని, రైతులు తమ వడ్లను కాంటా చేసిన వారం రోజులలోనే డబ్బులు తమ యొక్క ఖాతాల్లో జమ చేయబడుతున్నాయని అని అయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీల్య నాయక్,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాము,హరిచందర్,మణికంఠ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం...అందుకు తప్పదు భారీ మూల్యం


హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు
ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్

మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని అందుకు భారీ మూల్యం తప్పదనిహుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 5 పోలీస్ స్టేషన్లలో గత కొన్ని రోజులుగా స్పెషల్ మైనర్ డ్రైవింగ్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా మైనర్లు నడిపిన 26 వాహనాలను సీజ్ చేసి మైనర్ డ్రైవింగ్ చేసిన వారి కుటుంబ సభ్యులకు శనివారం సర్కిల్ కార్యాలయ ఆవరణలో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇది మొదటి కావడంతో కౌన్సిలింగ్ ఇచ్చి విడిచిపెడుతున్నామని.. జరిమానాలతో పాటు,మైనర్ డ్రైవర్లకు చట్టపరమైన చర్యలను కూడా తప్పవని ఇక నుంచి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనం నడిపితే ? 25,000 వరకు జరిమానా మరియు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష కూడా విధించవచ్చని తెలిపారు. దీనితో పాటు వాహన రిజిస్ట్రేషన్ రద్దు కావొచ్చని 18 సంవత్సరాలు పైబడి వారు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలుముత్తయ్య, బాబు, రవీంద్ర నాయక్, నరేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యకు వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డికి ఘన సన్మానం

ప్రజా గొంతు న్యూస్ చౌటుప్పల్




చౌటుప్పల్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ను, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ని మరియు పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయలింగస్వామి మాదిగ పాల్గొని నూతన పాలకవర్గానికి స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులకు మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ పక్షాన హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ కుమార్ మాదిగ,,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుడ్డేటి యాదయ్య బక్క శ్రీనాథ్ కోయిలగూడెం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మేడి యాదయ్య ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాము ఎమ్మార్పీఎస్ నాయకులు తూర్పుంటి యాదయ్య, చింతల సాయిలు,లందగిరి భీమయ్య మాదిగ,మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్రశంకర్, ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం,ఏమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దొనకొండ కృష్ణ,చెంచల శ్రీనివాస్,గ్యార సుధాకర్,ఊదరి యాదయ్య బొడ్డు పరమేష్ ఊదరి నరేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# అలరించిననృత్యప్రదర్శన

శేరిలింగంపల్లి ప్రతినిధి మే 10 (ప్రజాగొంతుక) :

మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి మేఖల అగ్నిహోత్రి న్భారతనాట్య నృత్య ప్రదర్శనలో పుష్పాంజలి, , నవరస శ్లోకం దరువు వర్ణం, అంతఃపుర గీతం, ఆనంద నటన నాడినారు అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీదేవి ప్రశాంత్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహన, బ్రహ్మాంజలి, అలరులు కురియగా, బ్రహ్మాంజలి, నారాయణతేయ్ , నమఃశివాయ , దశావతార శబ్దం, పలుకే బంగారమయేహ్నా, నీలమేఘ శరీర, అదివో అల్లదిగో, కొలువైతివరంగశాయి అంశాలను ఇరా, ఊర్మిళ, గీతికా, చార్వి, దియా, నైనికా, నిషిద్ధ, జాహ్నవి, అనూష, తనుశ్రీ , గోవర్ధిని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కళాకారులందరికి జ్ఞాపికలు ఇచ్చి సత్కరించారు.

# వీరుల త్యాగాలు మరువలేనివి.



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లా పెనుగొండ నియో జకవర్గం గోరంట్ల మండలం కళ్ళీ తాండ గ్రామానికి చెందిన జవాన్ మురళి నాయక్, మహారాష్ట్రకు చెందిన సచిన్ యాదవ్ రావు జమ్ము కాశ్మీర్లో వీరమరణం పొందారు. జమ్ము కాశ్మీర్ లో పాకిస్తాన్ సైన్యం జరిపిన బాంబు దాడిలో ఆయన అమరుడయ్యారు. ఈ క్రమంలో మురళి నాయక్, సచిన్ యాదవ్ రావు వీరమరణం పై బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ భద్రతలో తన ప్రాణాలను పణంగా పెట్టి వీర మరణం పొందిన మురళి నాయక్,సచిన్ యాదవ్ రావు మరువలేమని ఆయన అన్నారు. అలాగే మురళి నాయక్,సచిన్ యాదవ్ రావు కుటుంబీకులకు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మీ మరణం ను , మిమ్మల్ని భారతీయులు ఎప్పుడు మర్చిపోరు. ప్రతి హృదయంలో చిరస్థాయిగా ఉంటారు అని అన్నారు.




# పాపన్నపేట బిజెపి మండల అధ్యక్షుడిగా సంతోష్ చారి

ప్రజాగొంతుక( పాపన్నపేట మే 10)శనివారం భారతీయ జనతా పార్టీ పాపన్నపేట మండల నూతన అధ్యక్షులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ నియామక పత్రాన్ని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మరియు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, సమక్షంలో అందజేశారు. పార్టీని సంస్థగతంగా మండలంలో ముందు ఉంచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి బిజెపిని ప్రగతి పథంలోకి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా నియామక పత్రం ఇచ్చిన జిల్లా నాయకులు సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు శంకరయ్య, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# బాక్సాఫీస్ దుమ్మురేపిన సింగిల్..

ప్రజా గొంతుక డెస్క్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పించగా విద్యా కొప్పినీడు, భాను ప్రతాప్, రియాజ్ చౌదరీ నిర్మించారు. కార్తీక్ రాజు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా మే 9వ తేదీన గ్రాండ్‌గా రిలీజైంది. బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్ కలెక్షన్లు సాధించావనే వివరాల్లోకి వెళితే..ఫన్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఆధారంగా వినోదభరితంగా రూపొందించిన ఈ చిత్రాన్ని సుమారుగా 15 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందించారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్‌ను 8 కోట్లుగా వాల్యూ కట్టారు అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ చిత్రాన్ని సుమారుగా తెలుగు రాష్ట్రాల్లో 400 స్క్రీన్లలో, ప్రపంచవ్యాప్తంగా 700 స్క్రీన్లలో రిలీజ్ చేశారు అని ట్రేడ్ వర్గాలు వెల్లడించారు.సింగిల్ చిత్రం తొలి రోజు సానుకూలమైన కలెక్షన్లను రాబట్టింది. ఈ చిత్రం ఇండియాలో 2.5 కోట్లు నెట్, 2.9 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించింది. ఇక ఓవర్సీస్‌లో కూడా భారీ కలెక్షన్లను సాధించింది. ఈ చిత్రం 125%ఖ% డాలర్లు అంటే సుమారుగా 1.1 కోట్ల రూపాయలు వసూలు చేసింది. దాంతో తొలి రోజు 4 కోట్లకుపైగా వసూళ్లను రాబట్టింది.






# మహమ్మదాబాద్ మండలంలో క్రొవ్వత్తులతో ర్యాలీ

మహమ్మదాబాద్ మే 10 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం పాకిస్తాన్ తో యుద్ధంలో అమరులైన వీర జవాన్ల లకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు మన దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ సూరజ్ యాదవ్ కమల్ కాంబోజ్ సచిన్ యాదవ్ దినేష్ శర్మ అమిత్ చౌదరి వీరి ఆత్మకు శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించారు మహ్మదాబాద్ మండలం గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్ మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి మాజీ కో ఆప్షన్ రహీం మాజీ ఎంపీటీసీలు అక్బర్ వేణు గౌడ్ నరసింహులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పవన్ కుమార్ సి కేశవులు సత్తయ్య చెన్నయ్య రాములు మహమ్మద్ బాబా పప్పు డీలర్ శివ యాదయ్య వెంకటయ్య, హన్మంతు, శ్రీనివాస్, జనార్దన్, షాఫి, బాబు, రవీందర్,గ్రామ పెద్దలు యువకులు పెద్ద పిల్లలు ఎత్తున పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీలో పాల్గొన్నారు

# ఉగ్రవాదులు భూమ్మీద ఉండకూడదు



ప్రజా గొంతుక/ఇన్ని రోజులు మనం యుద్ధం రాకూడదనే కోరుకున్నాం. కానీ, ఉగ్రవాదులు మన ప్రజలను చంపుతుంటే సహించేది లేదు. భారత్ ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వలేదు.ఇన్ని రోజులు మన మీద జరిగిన దాడుల తర్వాత ఆ బాధను తీర్చుకోవడానికే ఇప్పుడు మన ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. వారి దుశ్చర్యలను తిప్పి కొడుతున్నాం. మనది దూకుడు కాదు... దశాబ్దాల బాధకు సమాధానం. అసలు ఉగ్రవాదులు భూమ్మీద ఉండకూడదు" అని హీరోయిన్ జాన్వీ కపూర్ పేర్కొన్నారు.కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు సినీ ప్రముఖులు ఇండియన్ ఆర్మీపై ప్రశంసలు కురిపిస్తూ, వారికి మద్దతుగా సోషల్ మీడియాలోపోస్టులు పెడుతున్నారు. జాన్వీ కపూర్ కూడా ఇప్పటికే పలుపోస్టులు పెట్టినప్పటికీ, తాజాగా తన ఇన్ స్టాగ్రామ్‌లో సుదీర్ఘమైనపోస్ట్ పెట్టారు. "ఇండియా-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో జమ్మూపై దాడుల విజువల్స్ చూసి దిగ్భ్రాంతికి గురయ్యాను

# హీరో సూర్యతో పోటీకి రెడీ




ప్రజా గొంతుక/టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు జంటగా నటిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కీర్తిస్వరన్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఇది ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న నాల్గవ చిత్రం.చిత్రానికి 'డ్యూడ్' అనే పేరు పెట్టారు. 2025 దీపావళికి తమిళం, తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ప్రదీప్ కోసం కీర్తిస్వరన్ విభిన్నమైన ప్రేమకథ రాసి దర్శకత్వం వహిస్తున్నారట.కొన్ని సినిమాలకే దీపావళికి సినిమా విడుదల చేస్తున్నారు ప్రదీప్. ఈ దీపావళికి సూర్య నటిస్తున్న ఆర్.జే. బాలాజీ దర్శకత్వంలోని సినిమా కూడా విడుదల కానుందని సమాచారం. ఇది కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.